విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 06, ఫిబ్రవరి 2023

రైతు అవతారమెత్తిన చెన్నరాయుడు

విశాలాంధ్ర-విడపనకల్లు : పలు రాజకీయ నాయకులు ఖద్దరు బట్టలు వేసుకుని ఆఫీస్‌లో కూర్చొని సమస్యలను పరిష్కరించాలి అని నిత్యం వుంటారు. అనుకుంటే పొరపాటే. అవసరమైతే ప్రజల్లోకి వెళ్లి వారితో మమైకం అయ్యేవారే నిజమైన ఈ మాటనే నిజం చేస్తున్నారు. విడపనకల్లు మండల కేంద్రంలోని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చెన్నరాయుడు వారి వ్యవసాయ క్షేత్రంలో జొన్న పంట కోత ప్రయోగం ఆదివారం చేశారు. పొలం పక్కన అలాగే రైతులతో మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. కూలీ మహిళలతో కలసి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా మన రాష్ట్రంలో మాత్రమే రైతులకు న్యాయం చేస్తున్నామని, ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ పాలనలో రైతుకూలీ, కౌలు రైతులు, వ్యాపారస్తులు, విద్యార్థులు, మహిళలు ఎవరూ కూడా ఆనందంగా లేరన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక పోవడంతో అనేక ఇబ్బందులు గురువుతున్నట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వలన సొంత పార్టీ వారికే లబ్ధి చేకూరినట్లు తెలియజేశారు.

కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ఆత్మకూరు మండల ఆర్‌డిటి స్కూల్ నందు ఆత్మకూరు మండల కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ, సనప ఆదివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమావేశంలో ఆత్మకూరు మండల వ్యాప్తంగా జగనన్న ఇల్లు 1,80,000 ఇస్తున్న జగనన్న ఆ డబ్బులు ఏమాత్రం సరిపోలేదని లబ్ధిదారులు వాబోతున్నారు అందుకోసం ఐదు లక్షలు ఇవ్వాలని లబ్దారులు కోరుచున్నారు. ఆత్మకూరుమండల వ్యాప్తంగా జగనన్న ఇండ్లను కట్టుకునే లబ్ధిదారులంతా కలెక్టరేట్ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి బండారు శివ, రాప్తాడు నియోజకవర్గం వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బి. రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టుయు జిల్లా కార్యదర్శిగా సురేష్

విశాలాంధ్ర-గుంతకల్లు : ఐఎఫ్‌టుయు జిల్లా మహాసభల్లో జరిగిన నూతన కమిటీలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులుగా బి.యేసురత్నం, ఐ ఎఫ్ టు యు జిల్లా కార్యదర్శిగా బి.సురేష్ లను ఐ ఫ్ టుయు రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు ఎన్నిక చేసినట్లు ఆదివారం పత్రికటనలో పేర్కొన్నారు. అదేవిధంగా ఐఎఫ్‌టుయు జిల్లా ఉపాధ్యక్షులుగా బి.చిక్కన్న, జి.రవీంద్ర, జిల్లా సహాయ కార్యదర్శి ఎం. సురేష్ బాబు, కోశాధికారిగా జగన్, మారుతితో పాటు 9మంది కమిటీ సభ్యులు చిన్న,దేవేంద్ర,బీమా, చెన్నప్ప, పకీరప్ప, తిప్పయ్య, ఎర్రి స్వామి,గంగాధర్,రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులుగా నలుగురిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. జిల్లా మహాసభల్లో చేసిన తీర్మానాలపై చర్చించారు. జిల్లాలో మూతపడిన పారిశ్రమలను ప్రభుత్వం తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని తెలిపారు.

రైలు పట్టాల పక్కన గుర్తుతెలియని మృతదేహం

విశాలాంధ్ర-గుంతకల్లు : బంటానహల్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం పడి ఉన్నట్లు రైల్వే జిఆర్‌పి పోలీసులు ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. జి ఆర్ పి పోలీసుల వివరాల మేరకు ఈ గుర్తు తెలియని మృతదేహం వయసు 40 సంవత్సరాలు ఉంటుందని రైలు పైకి ఎక్కడం వలన కరెంటు షాక్ తలకు తగిలి చాతికి చేతులకు కాలిపోయిన గాయలతో మృతి చెందినట్లు తెలిపారు. ఇతడిని ఎవరైనా గుర్తుపడితే రైల్వే జి ఆర్‌పి పోలీసుల ఫోన్ నెంబర్ 9866144616, 9000324227 సమాచారం తెలపాలని కోరారు.

వైభవంగా ఏటీ గంగమ్మ తిరునాళ్లు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నాహోబిలంలోని పెన్నా నది వద్ద ఆదివారం ఏటి గంగమ్మ తిరునాళ్లు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఏటా మాఘ మాసంలో మూడవ వారంలో ఈ తిరునాళ్ళు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు పుణ్యస్నాలను ఆచరించి గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలను నిర్వహించారు. అమ్మవారి ఉత్సవమూర్తిని ఆలయ పూజారులు మేళ తాళాల మధ్య ఊరేగించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో పెన్నా నది ప్రాంతమంతా కిటకిటలాడింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులకు ఉరవకొండ పట్టణానికి చెందిన కురబ సంఘం, మరియు వైసీపీ నాయకులు అయిన ఆకుకూర నాగరాజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆధారాలతో నిరూపిస్తాం...మంత్రి చర్చకు సిద్ధమా ?

విశాలాంధ్ర - కళ్యాణ దుర్గం టౌన్ : రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి కళ్యాణదుర్గం శాసనసభ్యురాలు ఉషశ్రీ చరణ్ భూ దందాలను ఆధారాలతో నిరూపిస్తామని, ఆమె చర్చకు సిద్ధమా అని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి సవాల్ విసిరారు. ఆదివారం పట్టణంలోని ఆయన వ్యక్తిగత కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ నిజ నిర్ధారణ కమిటీతో వెళ్తున్న తమ పార్టీ నాయకులను పోలీసులు అడ్డుపెట్టుకుని అడ్డగించడంలో నేనీ అవినీతి బయటపడిందని, మంత్రి పోలీసులను వ్యక్తిగత కార్యదర్శులుగా ఉపయోగించుకోవడం పోలీసు వ్యవస్థకే సిగ్గుచేటు అన్నారు. మీరు మీ ప్రభుత్వం పోలీసులు అడ్డుపెట్టుకొని ఎన్ని కుతంత్రాలు చేసిన అధికార పార్టీ అవినీతిని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మా అధ్యక్షులు చంద్రబాబు ఆదేశాల మేరకు శిరసా వంచి పనిచేసి నారా లోకేష్ చేపట్టిన యువగళం కార్యక్రమం విజయవంతం చేస్తామని, పోలీసులు కూడా అత్యుత్సాహం ప్రదర్శించడం మానుకోవాలని, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం రావడం తధ్యమని వారు హితవు పలికారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మోరేపల్లి మల్లికార్జున, యువ నేత మారుతి చౌదరి, రూరల్ మండలం కన్వీనర్ గోళ్ళవెంకటేశులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో ప్రజల చెంతకు పథకాలు..వాలంటీర్ల సేవలు అమోఘం

విశాలాంధ్ర-గుంతకల్లు : రాష్ట్రంలో పేద ప్రజలకు క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను స్థాపించి ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు తీసుకు వెళ్ళేందుకు వాలంటీర్ల సేవలు అమోఘమని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మార్కెట్ యార్డ్ లో సచివాలయ కన్వీనర్లు వార్డు వాలంటీర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ భవాని,వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్విఆర్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైవిఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందడమే ధ్యేయంగా ఒక గొప్ప సంకల్పంతో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చాడని తెలిపారు. ప్రస్తుతం వాలంటీర్లు క్షేత్రస్థాయిలో మరింత సంక్షేమ పథకాలను అందించే విషయంలో చురుగ్గా పని చేయాలని సూచించారు. మండలంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. వైస్ చైర్ పర్సన్ మైమున్ బి.మాజీ మున్సిపల్ చైర్మన్ రామలింగప్ప ,వైయస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షుడు బి.సుంకప్ప ,సచివాలయ కన్వీనర్ జింకల రామాంజనేయులు,ఎద్దుల శంఖర్, కౌన్సిలర్లు మహాలక్ష్మి, బళ్లారి నాగేష్, వై.సుధాకర్ ,రంగన్న, ఉడదాల ప్రభాకర్,ఎండిఆర్ ఖలీల్,మౌలా పాల్గొన్నారు.

అనంతలో చిరుతల స్వైర విహారం

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : చిరుతపులులు అనంతపురం జిల్లాలో స్వైర విహారం సృష్టిస్తున్నాయి. అటవి ప్రాంతంలోకి మేత కోసం వెళ్తున్న మేకలు, గొర్రెలు,ఆవులు మందల పై చిరుతపులులు దాడి చేసి చంపేస్తున్నాయి. కళ్యాణదుర్గం ప్రాంతంలో ఆదివారం తెల్లవారు జామున అవుదూడను చంపిన చిరుతలు కామక్కపల్లి గ్రామ సమీపంలోకి వచ్చిందని స్థానికులు తెలిపారు. వరుస సంఘటనలతో పశువుల యజమానులు గగ్గోలు పెడుతున్నారు. చిరుతలు, ఎలుగుబంట్లు ఎక్కువగా ఉన్న కళ్యాణదుర్గం ప్రాంతంలో కొండ ప్రాంతాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, గొర్రెల యజ మానులు పశువుల కాపర్లు హడలెత్తిపోతున్నారు. తాజాగా కళ్యాణదుర్గం మండలం కామక్క పల్లి లో ఊరి శివారులకు వచ్చిన చిరుతలు కుక్కలను చంపి, సమీపంలోని ఆవుల మందపై పడి ఒక ఆవు దూడను చంపితిన్నాయి. ఇది గమనించిన స్థానికులు అటవి శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి గ్రామంలో పరిశీలించారు. చిరుతల జాడలను గుర్తించిన అటవీశాఖ అధికారులు నివారణ చర్యలు తీసుకుంటామని స్థానికులకు భరోసా ఇచ్చారు. అయినా గ్రామస్తులు బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు.పగటిపూట సైతం పొలాల్లోకి వెళ్లాలంటే చిరుతల దాడి చేస్తాయేమో అని ఆందోళన చేస్తున్నారు. అటవీ ప్రాంతంలోని గ్రామాల్లో అడవి జంతువుల బారిన పడకుండా నివారణ చర్యలు అటవీశాఖ అధికారు లు చెప్పారు.

పరీక్షల సమయం ..ఆరోగ్యమే కీలకం

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : విద్యార్థి దశలో పదో తరగతి ఎంతో కీలకం ఉన్నత విద్యకు ఉజ్వల భవితకు ఈ ఫలితాలే తలమానికం ఇంతటి ప్రాధాన్యత ఉన్న 10వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 3నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్తీర్ణతతో పాటు మంచి గ్రేడు పాయింట్లు సాధించడానికి విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. దీంతో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల యజమాన్యాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించడం పరిపాటి. ఈ క్రమంలో సెలవులు, సహా ఇతర ఖాళీ సమయాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పిల్లలు కూడా రాత్రి పగలు శ్రమిస్తున్నారు. ఈ కీలక సమయంలో పిల్లలు తీసుకుని ఆహారం అలవాట్లు వారి ఆరోగ్యం పై ప్రభావం చూపుతాయని వైద్యులు సూచిస్తున్నారు. తగిన జాగ్రత్తలు పాటించాలని విద్యాధికారులు తెలియజేస్తున్నారు. నియోజకవర్గంలో వేలాదిమంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక కథనం.

ఒత్తిడి లేకుండా చదవాలి...మండల విద్యా అధికారి తిమ్మప్ప బొమ్మనహాళ్ విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా చదువుకోవాలి, నేర్చుకున్న అంశాలను రాసుకోవాలి, ఏకధాటిగా చదవకుండా విశ్రాంతి తీసుకుంటూ పాఠ్యాంశాలు అభ్యసిస్తే మంచి మార్కులు పొందవచ్చు, సబ్జెక్టుల వారిగా పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు పునర్చన చేయాలి, తప్పులు సరిదిద్దుకోవచ్చు, తోటి విద్యార్థులతో కలసి చదవడం బృంద చర్చల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. పరీక్షల సమీపిస్తున్న కొద్ది సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక నిర్దేశించుకుని సాధన చేయాలి.

గ్రామ రథసారతులకు అవగాహన

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం అవర్ణలో ఆదివారం గ్రామ రథసారతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రత సారతులను, సచివాలయం కన్వీనర్లను నియమించడం జరిగిందన్నారు. 50ఇళ్లకు ఇద్దరని నియమించడం జరిగిందని, మీరు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తెలుపుతూ వారికి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నెల 11 వ తేదీన ఈ కార్యక్రమాన్ని ప్రారంభం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ వన్నూరుస్వామి, ఎంపిపి పవిత్ర, సచివాలయ మండల కన్వీనర్ రాళ్ళ తిమ్మరెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున, సింగాడి జగదీష్, సర్పంచ్ లక్ష్మి, విద్య కమిటీ చెర్మన్ తొండే వెంకటేష్, గొల్ల సురేష్, కరిడి మల్లికార్జున, శివలింగప్ప, నల్ల బండ్ల వన్నురప్ప, వసగుడ్డం మంజు, గ్రామ వలెంటర్ తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : జిల్లాలో కన్నడ మధ్యమ పాఠశాలలకు నియమ నిబంధనలను ఉల్లంగించి నియమకాల పొందిన వారిపై చర్యలు తీసు కొని మాకు న్యాయం చేయాలని కన్నడ మధ్యమ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి ఆదివారం వినతిపత్రం అందించారు. నియమ నిబంధనలు ఉల్లగించిన వారిపై సంబందిత అధికారులతో న్యాయవిచారణ కమిటి వేయించి న్యాయంగాన్ని ఉల్లంగించిన వారి పై తగిన తగిన చర్యలు తీసుకొని స్థానిక నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నూరుస్వామి, సింగాడి జగదీష్, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, రాళ్ల తిమ్మారెడ్డి, ఓబుళాపురం సర్పంచ్ మల్లికార్జున, విద్యాకమిటి ఛైర్మెన్ తొండే వెంకటేశులు, జాజరకల్లు వెంకటేష్‌రెడ్డి, గంగాధర(గుండా), సింగాడి మంజు, దాదా, ఉపాధ్యాయులు బాలరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ మండల కన్వీనర్‌గా రాళ్ల తిమ్మారెడ్డి

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : మండలంలో ఉన్న అన్ని సచ్చివాలయాలకు సచ్చివాలయ మండల కన్వీనర్‌గా గొడిశెలపల్లి రాళ్ల తిమ్మారెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించారని, ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తానన్నారు. జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారకులకు ఎళ్లవేళ్లల అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారానికి కృషిచేస్తానని, నా పై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్ర జగన్‌కు, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి రుణపడి ఉంటానని ఆయన తెలిపారు.

న్యాయం అడిగిన న్యాయస్థులను ఇబ్బంది పెట్టిన పార్టీ వైసీపీ

విశాలాంధ్ర - పెనుకొండ : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ప్రజస్థానం టు నాయస్థానం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జి బికె. పార్థసారథి మరియు జడ్జి రామకృష్ణ. అనంతరం ఇరువురు మాట్లాడుతూ కరోనా మహమ్మారి ప్రబలి ప్రజల ప్రాణాలు పోతున్న సమయంలో రోగులకు, ఉద్యోగులకు మాస్కులు అడిగినందుకు వైసివి మంత్రులు, అధికారులు మరియు సియం వైయస్ జగన్ న్యాయస్థులు, వైద్యుల పై లేని పోని కేసులు పెట్టడమే కాకుండా ప్రాణాలు పోసే డాక్టర్ ను పిచ్చోడని, పది మందికి న్యాయం చేసే న్యాయస్థులు ద్రోహులు అనేలా వారిని తీవ్ర ఇబ్బంది పెట్టిన ఘనత వైసిపి ది అన్నారు. నేటి వైసిపి పార్టీలో యస్సి, యస్టిలు అంటే చిన్న చూపు ఐందని, దళిత సంఘాల మహిళలు నేడు అత్యాచారాలకు, అన్యాయాలకు గురి అవుతున్నారని, ఇది ఏమి అని ప్రశ్నించిన వారి పై అక్రమ కేసులు, వేధింపులకు గురి చేస్తున్నారని, ఇది రాజన్న రాజ్యం అని సంకలు గుద్దుకుంటున్న వైసిపి పాలనకు చరమ గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని, పైనున్న దేవుడు,కింద ఉన్న ప్రజలు అన్నిగమనిస్తున్నారని,శిశుపాలుడి వెయ్యి తప్పులు లాగ వైయస్ జగన్ పాపాలూ లక్ష దాటాయని,ఈ ప్రభుత్వానికి చరమ గీతం పాడి జగన్ ను జైలుకి పంపె సమయం దగ్గర పడిండిదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంనాయకులు,కార్యకర్తలు,దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో వ్యక్తి సజీవ దహనం

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం పందికుంట గ్రామంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు గుడిసెకు నిప్పంటుకుని అందులో నివసిస్తున్న నాగప్ప(75) అనే వృద్ధుడు సజీవ దహనం అయ్యాడు.మృతి చెందిన వృద్ధుడికి అయినవారు ఎవరూ లేకపోవడంతో కొన్నేళ్లుగా గ్రామ శివారులో చిన్నపాటి గుడిసెను వేసుకొని జీవిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు గుడిసెకు నిప్పంటుకుని సజీవ దహనం అయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోస్టార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఆలయంలో అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-గుంతకల్లు : మండల సమీప ప్రాంతంలో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా పంచామృత అభిషేకాలు అర్చన విశేష పూజలు నిజరూప దర్శనం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయంలో ఆలయ నిర్వాహకులు విజయ ప్రసాద్ పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన శిల్ప విగ్రహావిష్కరణకు కార్యకర్తలు తరలిరండి

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు వేలాది మంది తరలి రావాలని విడపనకల్లు మాజీ ఎంపిపి రమణరెడ్డి, గడేకల్ గ్రామ మాజీ సర్పంచ్ పోంపాపతి, డొనేకల్ రాంబాబు, సురేష్, పాల్తూరు మాలింగ, మాజీ ఎంపిటీసి ఓబులేసు, సుంకన్న, రామకృష్ణ, భూమా వన్నూరస్వామి ఆదివారం వారు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. సోమవారం నాడు కీర్తిశేషులు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే కొనకొండ్ల ఎల్లారెడ్డి గారి భీమరెడ్డి నూతన శిల్ప విగ్రహావిష్కరణ మరియు బీమా పార్క్ ప్రారంభోత్సవం కార్యక్రమం జరుగుతున్నది వారు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10గంటలకు గుంతకల్లు- కొనకొండ్ల రోడ్డు నందు హనుమాన్ జంక్షన్ దగ్గర నిర్వహించబడుతుందని, కావున ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

టెండరు ప్రకటన

శ్రీగవిమఠ సంస్థానం

ఉరవకొండ, అనంతపురము జిల్లా

టెండరు నోటీసు:-01/2023 తేది: 05.02.2023

మఠము నందు వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా రంగులు వేయుట, విద్యుత్ అలంకరణ మరియు పెండాల్స్, బ్యారికేడింగ్ ఏర్పాటు చేయుటకు గాను దేవదాయశాఖ మరియు ఇతర ప్రభుత్వశాఖలలో రిజిస్ట్రేషన్ కాబడిన కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లను ఆహ్వానించడమైనది.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా విలువ రూ. లలో	కాంట్రాక్టర్ శ్రేణి	ధరావత్తు పైకం రూ. లలో	టెండరు ఖరీదు రూ. లలో	పని పూర్తి చేయు కాలం
1	రంగులు వేయుట	1,35,108-00	5. ఆపైన	3,378-00	500-00	7 రోజులు
2	విద్యుత్ అలంకరణ	41,844-00	5. ఆపైన	1,046-00	500-00	7 రోజులు
3	పెండాల్స్ & బ్యారికేడింగ్	73,200-00	5. ఆపైన	1,830-00	500-00	7 రోజులు

షరతులు : (1) టెండరు షెడ్యూలు కొరకు పై మఠం సహాయ కమీషనరు / మేనేజరు గారికి **07.02.2023** లోగా దరఖాస్తు చేసుకొనవలెను. దరఖాస్తుతో బాటు ధరావత్తు పైకం డి.డి ద్వారా చెల్లించవలెను. మరియు కాంట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ విధిగా జతపరచవలెను. టెండరు ఖరీదు నగదుగా చెల్లించవలెను. (2) ధరావత్తుపైకం సహాయ కమీషనరు / మేనేజరు, శ్రీగవిమఠ సంస్థానం, ఉరవకొండ పేరున డి.డి తీయవలెను. (3) టెండరు షెడ్యూలు మా కార్యాలయంలో **08.02.2023** ప.తేదిన ఇవ్వబడును. (4) సీల్డు కవరుపై పని పేరు స్వంత చిరునామా వ్రాయవలెను. ఏ సంస్థకు ధరావత్తు పైకంలో మినహాయింపు లేదు. (5) సీల్డు టెండర్లను **09.02.2023 తేది మధ్యాహ్నం గం॥ 3.00 లలోపు** మా కార్యాలయంలో అందజేయవలెను. అదే రోజు గం॥ **3.30 ని॥లకు** హాజరైన టెండరు దారుల సమక్షంలో కార్యనిర్వహణాధికారి చే టెండర్లు తెరవబడును. (6) ఏ టెండరుదరునైనా ఏ కారణం చూపకనే తిరస్కరించు అధికారము సహాయ కమీషనరు / మేనేజరు గారు కలిగియున్నారు. (7) ఇతర విషయములు మా కార్యాలయంలో తెలుసుకోగలరు.

సం/- సహాయ కమీషనరు / మేనేజరు
శ్రీగవిమఠ సంస్థానం
ఉరవకొండ (టౌన్ & మం.)
అనంతపురము (జిల్లా).

మోటార్ మరమ్మత్తులు

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల పరిధిలోని వి.కొత్తకోట గ్రామం సర్పంచ్ ఎస్.తిమ్మరాజు ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా బోర్ పనిచేయకపోవడం బోర్ సంబంధించిన మోటర్ మరమ్మత్తులు చేయించారు.

వైఎస్ఆర్ భీమా తక్షణ సహాయం అందజేత

విశాలాంధ్ర - డి. హీరేహాళ్ : మండల పరిధిలోని గోడిసిలపల్లి గ్రామంలో ఆకస్మికంగా అనారోగ్య రీత్యా శనివారం మృతి చెందిన మంగలి భాస్కర్ కుటుంబానికి సచివాలయ ఉద్యో గులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ఆర్ భీమా లక్ష రూపాయలలో భాగంగా తక్షణ సహాయం కింద రూ. 10 వేలు ఆదివారం అందజేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ కుటుంబన్ని పోషించే పెద్ద దిక్కున కోల్పోయిన కుటుంబ సభ్యులకు ఈ వైస్సార్ భీమా తో ఎంతో ఆసరాగా తోడ్పాటు నిలుస్తుందని తెలిపారు. గ్రామ సర్పంచు రాళ్ళ తిమ్మారెడ్డి, జిల్లా స్టిరింగ్ కమిటీ సభ్యులు వి.రవీంద్రనాథ్ రెడ్డి, సచివాలయం కన్వీనర్ బండి రామక్రిష్ణ రెడ్డి, విద్యా సంక్షేమ సహాయకులు గౌస్, విద్యా కమిటీ చైర్మన్ బోయ వన్నూరస్వామి, వాలంటీర్ రామక్రిష్ణ, పాల్గొన్నారు.

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేయండి

విశాలాంధ్ర - అగళి : మడకశిర నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి వైఎస్ఆర్సిపిని మరింత బలోపేతం చేసిమళ్లీ వైకాపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. స్థానిక ఆర్కే కల్యాణమండపంలో ఆదివారం సచివాలయ కన్వీనర్ల 'గృహ సారధులకు శిక్షణ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా సీఎం జగన్మోహన్ రెడ్డి చేసేందుకు సచివాలయ కన్వీనర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. గ్రామ స్థాయిలో కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. రెండోసారి వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలతోపాటు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. తెలుగు పార్టీ ఎన్ని కుయక్తులు పన్నినా అధికారంలోకి రావడం కష్టమన్నారు. జెసిఎస్ కన్వీనర్ శివన్న, మండల కన్వీనర్ మహీంద్రా, నాయకులు నటరాజ్, చంద్రప్ప, హేమంతరాజు, సతీష్, వినయ్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ లింగరాజు,సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్పొరేషన్ డైరెక్టర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గొర్రెలు చోరి

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : మండలం లోని శ్రీధరగట గ్రామం లో గొర్రెలు చోరీ కి గురయ్యాయి. భాధితుడు కృష్ణ తెలిపిన వివరాలు మేరకు శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు 4గొర్రెలు ను దొంగలించరుని తెలిపారు. వీటి విలువ రూ.75వేలు నష్టం జరిగినట్లు తెలిపారు. నెల కిందట తిప్పేస్వామి అనే వ్యక్తి కి చెందిన రెండు గొర్రెలు దొంగతనం జరిగింట్లు తెలిపారు. పోలీసులులకు ఫిర్యాదు చేస్తునట్లు తెలిపారు.

సజావుగా నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ నందు ఆదివారం నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు సజావుగా జరిగాయి. రెవెన్యూ డివిజన్ పరిధిలోని 13 మండలాలకు సంబంధించి 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ మెరిట్ పరీక్షలలో ఉత్తీర్ణులు అయితే 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు స్కాలర్షిప్లు పొందవచ్చునని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉన్నదని, ఈ పరీక్ష కేంద్రాలను పెనుకొండలో నిర్వహించామని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రంగస్వామి వివరాలను వెల్లడించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 264మంది విద్యార్థులను కేటాయించగా 252 మంది పరీక్ష రాయగా 12మంది పరీక్షకు హాజరు కాలేదు. ఈ పరీక్షా కేంద్రానికి చంద్రశేఖర్ చీఫ్ సూపర్డెంట్ గా వ్యవహరించారు. శ్రీలత డిఓగా వ్యవహరించారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల నందు 246 మంది. విద్యార్థులను కేటాయించగా 14 మంది పరీక్షకు హాజరు కాలేదు. 232 మంది పరీక్షకు హాజరైనట్లు ఈ పరీక్షా కేంద్రానికి కవిత చీఫ్ సూపర్డెంట్ గా వ్యవహరించగా నారాయణరెడ్డి డిఓగా వ్యవహరించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఏ సెంటర్ నందు 240మంది విద్యార్థులను కేటాయించగా 11 మంది పరీక్షకు హాజరు కాలేదు. 229 మంది పరీక్షకు హాజరైనారు. ఈ కేంద్రానికి జ్యోతిర్లత చీఫ్ సూపర్డెంట్ వ్యవహరిస్తూ, నాగార్జునుడు డిఓగా వ్యవహరించారు. బి కేంద్రం నందు 240 మందిని విద్యార్థులు కేటాయించగా 7 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాలేదు. 233మంది పరీక్షలకు హాజరైనట్లు ఈ కేంద్రానికి వెంకటరమణ చీఫ్ సూపర్డెంట్గా వ్యవహరిస్తూ మోహన్ బాబు డివోగా వ్యవహరించారు. పరీక్షలను అన్ని కేంద్రాలలోనూ సజావుగా నిర్వహించామని డివైఈఓ రంగస్వామి తెలిపారు.

మానవసేవే మాధవసేవ

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : మానవసేవే మాధవసేవ అన్న స్ఫూర్తితో పేదలందరికీ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం మాకు ఎంతగానో తృప్తిని కలిగించిందని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు.. వైకె శ్రీనివాసులు, కార్యదర్శి సుంకు సుకుమార్, కోశాధికారి రాధాకృష్ణ, క్యాంపు చైర్మన్ ఓవి. ప్రసాదు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరమును యువర్స్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో, శ్రీ చక్ర హాస్పిటల్ కర్నూలు వారిచే నిర్వహించారు. ఈ సందర్భంగా వైకే శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ శిబిరానికి మొత్తం 70 మంది రోగులు పాల్గొనడం జరిగిందని, ఇందులో 37 మందిని కంటి ఆపరేషన్కు ఎంపిక చేసి, ఈరోజే కర్నూలుకు పంపడం జరిగిందన్నారు. కంటి శుక్లములు గల వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించామని అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ/ఈహెచ్ఎస్ నిబంధనల ప్రకారం ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిబిరంలో శ్రీ చక్ర హాస్పిటల్ కంటి వైద్యులు, టెక్నీషియన్స్ రోగులను పరీక్షించారు. ఈ శిబిరా దాతలుగా అలుమ్ని 1986-91 బ్యాచ్ ధర్మవరం పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్వహించామన్నారు. మున్ముందు కూడా పేదలకు మరిన్ని సేవలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చాంద్ బాషా, రమేష్ బాబు, జయరాం, శ్రీ చక్ర హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - కదిరి : జగనన్న ఇంటి నిర్మాణానికి లక్ష ఎనబై వేల రూపాయలు ఏమాత్రం సరిపోదని ఐదు లక్షలకు పెంచాలనే డిమాండ్ తో నేడు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణం స్వాధీనం చేయాలని,జగనన్న కాలనీ, టిడ్కో గృహ సముదాయాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలనే డిమాండ్ తో చేస్తున్న ధర్నా కార్యక్ర మాన్ని పార్టీ నాయకులు,టిడ్కోఇళ్ళ లబ్దిదారులు,జగనన్న కాలనీ ప్రజలు తరలి వచ్చి ధర్నా విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

హెూరా హెూరీగా క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-పెనుకొండ : నియోజకవర్గంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహకా కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ కప్పు లో భాగంగా ఇందులో 50 టీములు తలపడుతున్నాయి. 10వ రోజు ఆదివారం పెనుకొండ టీమ్ మరియు కురుభవాండ్లపల్లి టీంలు తలపడగా పెనుకొండ టీం 16ఓవర్లలో 86 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు. అనంతరం కురుభవాండ్లపల్లి టీం 8 ఓవర్ లో 87 పరుగులు చేసి విజయం సాధించారు. క్రికెట్ పోటీలలో విజయం సాధించిన వారిని సవితమ్మ అభినందించారు.

ముగిసిన షోడశ వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణంలోని కొత్తపేటలో గల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు జనవరి 31వ తేదీ నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా చివరి ఆరవ రోజు ఆది వారం ఉదయము సుప్రభాత సేవ, షో ప్రచార పూజ, పుష్పయాగం, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను అర్చకులు సుదర్శనాచార్యులు, సునీల్ కుమార్ తో పాటు తిరుమల తిరుపతి పురోహితులు ప్రశాంతు, భార్గవ, మహేష్ లు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించారు. గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న ఈ బ్రహ్మోత్సవాలకు ఉభయ దాతలుగా వ్యవహరించిన వారికి, కమిటీ సభ్యులకు వాలంటీర్లకు, ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలందించిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలను కమిటీ ప్రతినిధులు మేటికలకుల్లాయప్ప, దత్త శివ, బేళ్లే నాగప్ప, సాగా సురేష్, శంకర సంజీవులు, రంగా శీన, గుద్దిటి రామాంజనేయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి హెచ్ ఎస్.. వాలంటీర్లు, మహిళా మండలి వారు భక్తాదులకు, సహాయకులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, ట్రస్ట్ సిబ్బంది, అభివృద్ధి కమిటీ, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సారదులే పార్టీ అభివృద్ధికి పునాది రాళ్లు

విశాలాంధ్ర-లేపాక్షి : ప్రస్తుతం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్తూ భవిష్యత్ రోజుల్లో పార్టీ అభివృద్ధిలో పునాదిరాళ్లుగా గృహ సారదులే నిలుస్తారని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం వెలుగు కార్యాలయం ఆవరణంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఆధ్వర్యంలో గృహ సారుదుల శిక్షణా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. మండలంలోని 12పంచాయతీలు లోని వాలంటరీ లు గృహసారథి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరిని ఉద్దేశిస్తూ ఎమ్మెల్సీ మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి జగనన్న సారథులుగా పనిచేసే తిరిగే అధికారాన్ని సాధించే విధంగా అడుగు లేయాలన్నారు. హిందూపురంలో 2024లో ఎమ్మెల్యే బాలకృష్ణ ఓడిపోతారని ఇప్పుడు ఎప్పుడు కూడా సవాల్ విసురుతున్నానంటూ ఆయన పేర్కొన్నారు. సినిమాలకే పరిమితమైన ఎమ్మెల్యే ప్రజల శ్రేయస్సు ఆయనకు అవసరం లేదని టైంపాస్ రాజకీయాలు చేయడానికి హిందూపురానికి వచ్చాడని ఇలాంటి వ్యక్తులను నమ్మి మోసపోవద్దన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు కూడా ప్రతి గృహ సారథి ప్రతిరోజు పార్టీ అభివృద్ధికి తోడ్పాటుగా ఉండాలన్నారు. ఎవరికైనాఏవైనా సమస్యలుఉంటే తెలపాలని ఆయన సూచించారు.

20వేలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - తలుపుల : స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న పెయిం టర్ హైదర్ వలీ మృతి చెందాడు. ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ఆదేశాల మేరకు ఉపసర్పంచ్ డీకే బాబు గుడ్ మార్నింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం బజార్లో పర్యటించి అక్కడ సమస్యలను ప్రజలు అడిగి తెలుసుకున్నారు. సంగంబజార్ లో ఉన్నటువంటి పెయింటర్ హైదర్ వలీ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో మరణించాడు. విషయం తెలిసిన వెంటనే వారికి కుటుంబ సభ్యులకు ఉప సర్పంచ్ డికె బాబు 20,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. డీకే బాబు మాట్లాడుతూ భవిష్యత్తులో మీకు ఏ సమస్య వచ్చినా అండగా ఉండాలని హామీ ఇచ్చాడు. వార్డు మెంబర్ మౌలాలి,భాష, రమేష్, ప్రభు, హరి, శ్రీనాథ్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటి మొక్కలు నాటడమే గ్రీన్ భారత్ ధ్యేయం

విశాలాంధ్ర-పుట్టపర్తి : సత్య సాయి జిల్లాలో కోటి మొక్కలు నాటడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని గ్రీన్ భారత్ ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి వారి శంకర్ నారాయణ తెలిపారు. ఆదివారం సత్యసాయి ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ జిబి (గ్రీన్ భారత్) ఛానల్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా శంకర్ నారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు ఉపాధ్యాయులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పచ్చదనం పెంచడమే ముఖ్య ఉద్దేశంతో పని చేస్తామన్నారు. ప్రజలను పచ్చదనం పెంచడం ప్రాణవాయువును కాపాడుకొనుటకు, పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ నిషేధానికి ఈ ఛానల్ ద్వారా చైతన్యం తెస్తామని చెప్పారు. పల్లె పల్లెలోనూ గ్రామ కమిటీలు ఏర్పాటు, విద్యార్థులతో ఏకో క్లబ్బులు ఏర్పాటు చేసి మొక్కలు పెంచడం, పరిరక్షించడంపై చైతన్యం తెస్తామన్నారు. 32 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా ఉంటూ వేలాది మొక్కలు నాటడం వల్ల నేడు మహా వృక్షాలు అయినాయి అన్నారు. కేవలం పచ్చదనం పెంచడం పైన, ప్లాస్టిక్ నిషేధం పైనే ఈ ఛానల్ పనిచేస్తుందని తెలిపారు. రత్నాకర్ మాట్లాడు తూ, మంచి ఆశయమేనని దీనికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా గౌరవ అధ్యక్షుడు, సుకుమార్ గుప్త, మీడియా ఇన్ చార్జ్ నిజాముద్దీన్, ఆదినారాయణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొల్లాపురం అమ్మవారి ఉత్సవాలు

విశాలాంధ్ర-సోమందేపల్లి : మండల పరిధిలోని మాగే చెరువు గ్రామంలో వెలిసిన కొల్లాపూరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఆదివారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఉత్సవాలకు వచ్చిన భక్తాదులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సింగల్ విండో అధ్యక్షులు కొల్లప్ప, స్థానిక ఎంపీటీసీ నాగప్ప, సర్పంచ్ నరసింహులు, గ్రామంలోని ప్రజలు మండల వ్యాప్తంగా ఉన్న భక్తాదులు పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేశారు.

మేలు చేసే విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

విశాలాంధ్ర-కదిరి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి మేలు చేసే విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లా ఇంచార్జి మంత్రి, మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ పేర్కొన్నారు. ఆదివారం కదిరి పట్టణంలో నూతన పట్టణ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, కదిరి ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ తో పాటు మంత్రి గుమ్మనూరు జయరామ్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రతి గ్రామంలో ప్రజలకు మేలు చేసే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ వారిని అన్ని విధాలా ఆదుకుంటున్నారన్నారు. ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేశారని అంటున్నారని అయితే ఆయన తెలుగుదేశం పార్టీకి వెళ్లాలనే ఉద్దేశంతో ఆరోపణలు చేస్తున్నారని, ఫోన్ ట్యాపింగ్ అనేది ఎక్కడా లేదన్నారు. నారా లోకేశ్ చేస్తున్న పాదయాత్రకు ఆదరణ లేదని, జనం తక్కువగా వస్తున్నారన్నారు. లోకేష్ కు పాదయాత్ర తరం కాదన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ భవ్య కిషోర్, సీఐలు తమ్మిశెట్టి మధు,శివ శంకర్ నాయక్,సూర్య నారాయణ, ఎస్ఐ లు ఇషాక్,బసప్ప పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-పుట్టపర్తి : చిత్రావతి నది ఒడ్డున వెలసిన గంగాభవాని ఆలయ నిర్మాణానికి భూమి పూజలు ప్రముఖులు పాల్గొన్నారు. ఆదివారం భూమి పూజ కార్యక్రమంలో శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నో ఏళ్లుగా నది ఒడ్డున గంగమ్మకు చిన్న గుడి ఉందని పెద్ద ఆలయం నిర్మించుటకు దాతలు సహకారంతో నిర్మాణానికి పూనుకున్నామని నిర్వాహకులు తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ పి సి గంగన్న, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, పొట్ల గంగాద్రి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గరుడోత్సవంలో ఊరేగిన చెన్నకేశవుడు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఆదివారం సాయంత్రం పౌర్ణమి సందర్భంగా గరుడోత్సవ కార్యక్రమం ఆలయ కమిటీ దాతలు, భక్తాదులు, ఆలయ అర్చకుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించామని ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, వైస్ చైర్మన్ కుండా చౌడయ్య తెలిపారు. ఆలయ అర్చకులు, కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్ వేదమంత్రాలు మంగళ వాయిద్యాల మధ్య ప్రత్యేక పూజలను వనర్చారు. వారు మాట్లా దుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించే కార్యక్రమంలో భాగంగానే ధర్మవరం పట్టణంలో కూడా గత కొన్ని నెలలుగా ఈ గరుడోత్సవ కార్యక్రమాన్ని పౌర్ణమి రోజున నిర్వహించడం జరుగుతోందన్నారు. గరుడ సేవ దాతలుగా కీర్తిశేషులు విజయలక్ష్మి, కీర్తిశేషులు గంజికుంట రంగనాయకుల యొక్క జ్ఞాపకార్థం వీరి కుమారులు గంజికుంట శ్రీధర్ బాబు, గంజికుంట కిషోర్ బాబు- రుక్మిణి సిల్క్స్ ఎంపోరియం- ధర్మవరం వారు వ్యవహరించారని తెలిపారు. ధర్మవరం పట్టణం సుఖశాంతులతో వెలగాలని, పట్టణ ప్రజలందరూ కూడా ఆరోగ్య వంతులుగా ఉండాలన్న ఉద్దేశంతోనే, ఈ మంచి కార్యం నిర్వహించుట మాకు ఎంతో సంతోషాన్ని, భక్తి భావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.గరుడ వాహనంలో వివిధ పూలమాలలతో చెన్నకేశవ స్వామిని అలంకరించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం దాతలను కమిటీ వారు ఘనంగా శాల్వాలతో సత్కరించారు. అనంతరం హెూదా రంగనాథ మహిళ సంఘం వారు ప్రదర్శించిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది.ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, భక్తాదులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

మట్టి దోపిడీపై పట్టించుకోని రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-కదిరి : ప్రభుత్వం మాది అందులో పని చేస్తున్న యంత్రాంగం మేం మా ఇష్టం మా రాజ్యం మట్టి మాఫియా చేస్తాం ఇంకేమైనా చేస్తాం మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు మమ్మల్ని ఎవ్వరు ఏమి చేయలేరు మీ ఇష్టం వచ్చింది పత్రికలో రాసుకోవచ్చు అని రెవెన్యూ అధికారులు విలేకరులపై ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్న తీరు కదిరి తహసిల్దార్ కార్యాలయంలో హల్చల్ చేస్తున్నాయి. అక్రమ మార్గంలో కోట్లు సంపాదించాలన్న లక్ష్యంతో అటు రెవెన్యూ అధికారులు ఇటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మట్టి మాఫియాతో కదిరి పట్టణంలోని పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ ప్రైవేటు భూములలో మట్టిని ఓబులాపురం మైనింగ్ మాదిరిగా అక్రమంగా క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. రెవిన్యూ అధికారుల కళ్ళు ఎదుటే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కోట్లు విలువచేసే మట్టిని అక్రమంగా విక్రయిస్తున్నారన్న విషయాన్ని విశాలాంధ్ర కదిరితహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దారు ఆర్ఐ ల దృష్టికి తీసుకెళ్లగా పత్రికా విలేకరులు ఇలా అడగడం సర్వసాధారణమైపోయింది మీ ఇష్టం వచ్చింది రాసుకోవచ్చు మీకు చెప్పాల్సిన అవసరం లేదు అంటూ సమాధానాలు చెప్పడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వ ప్రైవేటు భూములు గుర్తించడం వాటిపై క్రయ విక్రయాలు జరగడం కదిరి రియాల్టర్లకు సర్వసాధారణంగా మారిపోయింది. అలాంటి భూములు కదిరి పట్టణ ప్రాంతంలో ఉన్నట్లు రియాల్టర్లు కన్ను పడితే కొండలు, గుట్టలు తవ్వి టాక్టర్లు టిప్పర్ల ద్వారా మట్టితోపిడి చేయడం కదిరి ప్రాంతంలో పరిపాటిగా మారింది. యథ్ర మట్టి దొరికితే చాలు....అన్నట్లు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెట్రేగి పోతూ ప్రభుత్వ భూములలోని మట్టినీ తరలిస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయం సమీపానగల ది గ్రేస్ చర్చి గుట్టను గత నాలుగు రోజుల నుండి హిటాచి వాహనం పెట్టి యధేచ్ఛగా మట్టి దోపిడీకి పాల్పడుతున్నారు. గుట్ట నాలుగు రోజులుగా ట్రాక్టర్లు టిప్పర్లు ద్వారా మట్టిని యధేచ్ఛగా తరలిస్తున్న కూడా ఏ ఒక్కరికి కనిపించడం లేదని కదిరి పట్టణ వాసులు తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ట్రాక్టర్ మట్టి, కానీ ఇసుక కానీ సామాన్య ప్రజలు తరలిస్తే ట్రాక్టర్ సీజ్ చేసే తాసిల్దార్, రెవెన్యూ అధికారులు నాలుగు రోజులుగా మట్టిని రాళ్ళను యధేచ్ఛగా మట్టిని తోలేస్తున్నా వారికి కనిపించడం లేదా అని విమర్శలు ఉన్నాయి. అధికారులు ముడుపులు తీసుకోవడంతోనే అటువైపు కన్నీటి చూడడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. గుట్టను సాగు భాగం తవ్వి మట్టిని దోపిడీ చేస్తున్న పట్టించుకునేవారు కరువయ్యారని సామాన్యులకు ఓ న్యాయమా? రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మరో న్యాయమా? అంటూ పట్టణ ప్రజల పెదవి విరుస్తున్నారు. గుట్టను తవ్వేసిన రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్ట లేదంటూ రెవెన్యూ అధికారుల తీరును తూర్పురారబడుతున్నారు.గుట్ట ప్రాంతంలో గృహ నిర్మాణాలు కొనసాగుతున్నాయనీ ఇక్కడ మట్టి మాఫియా పై అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పట్టించి కొనే నాథుడు కరువయ్యారని కదిరిలో బహిరంగగానే చర్చ జరుగుతోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు రెవిన్యూ అధికారుల అండ దండలు ఉండడంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గుట్టను తవ్వేస్తున్న విషయమై తహశీల్దార్ నటరాజ్ ను వివరణ కోరగా మట్టినీ తోలుతున్న విషయం తన దృష్టికి రాలేదని తమ సిబ్బిందిని పంపి విచారించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.సదరు విషయమై మరో మారు వివరణ కోరగా రెవిన్యూ అధికారులు నీకు తోచిన విధంగా రాసుకోవాలంటు సమాధానం ఇచ్చారు. ఇప్పటికైనా రెవిన్యూ ఉన్నతాధికారులు మట్టి మాఫియా పై చర్యలు చేపట్టాలనీ ప్రజలు కోరుతున్నారు.

బంజారా సేవా సంఘం నూతన కమిటి ఎన్నిక

విశాలాంధ్ర-గోరంట్ల: అల్ ఇండియా బంజారా సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం పుట్టపర్తి సాయి ఆరామం లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా గోరంట్ల పట్టణానికి చెందిన ఎస్. నాగేనాయక్, జిల్లా ఉపాధ్యక్షునిగా గడ్డం తాండ వరుణ్ కుమార్ నాయక్,జిల్లా జనరల్ సెక్రటరీ గా కరావులపల్లి తాండ రాజేష్ నాయక్ లను ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేనాయక్ మాట్లాడుతూ బంజారా సేవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, బంజారా కుల ప్రజలను అభివృద్ధి పతంలో నడిపించడానికి నిజమైన విశ్వాసం,విధేయత చూపుతానని బంజారా సమగ్రతను కపడుతానని సంగం పెద్దలు నిర్దేశించిన నియమాలను పటిస్తానని,బంజారా సంప్రదాయాలను తప్పక గౌరవిస్తానని బంజారా హక్కుల కోసం పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రామిక వేత్త సునీతా శంకర్ లాల్ నాయక్, జడ్పిటిసి పాలే జయరాం నాయక్ , ఎర్ర భాస్కర్ నాయక్,లాయర్ తిప్పేనాయక్,రిటైర్డ్ ఎస్పీలు లక్ష్మనాయక్,చక్రినాయక్,మొరళి మోహన్ నాయక్,ఘనే నాయక్, పెడపల్లి శ్రీనివాస్ నాయక్, సీనా నాయక్, రంగా నాయక్,జగదీష్ నాయక్,బాలు నాయక్ తో పాటు జిల్లాలోని వివిధ మండలాల లో గల బంజారా లు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నల్లచెరువు రూరల్ : మండల పరిదిలోని పి.కొత్తపల్లి వైకాపా నాయకులు నాగ భూషణం నూతన గృహప్రవేశ కార్యక్రమంకు అహ్వానంమేరకు కదిరి ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి విచ్చేసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగ భూషన దంపతులు ఎమ్మెల్యే కి దుషాలవాలు కప్పి పూలమలాలతో ఘనంగా సన్మానించారు. కదిరి మున్సివల్ చైర్మన్ నాజీర్ మున్నిసా.యస్ మొలకల పల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు కూరుకురు నిరంజన్ రెడ్డి.ఎంపీటీసీ రమణా రెడ్డి.ఆర్టీ ఐ జిల్లా అధ్యక్షుడు సోమ గుట్ట సోమశేఖర్ రెడ్డి. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : ప్రతి ఒక్కరూ దైవచింతలను అలవర్చుకోవాలని షిరిడి సాయిబాబా సేవాసమితి అధ్యక్షులు బంధనాథం సూర్యప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని సాయి నగర్ లో గల షిరిడి సాయిబాబా మందిరంలో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అర్చకులు 70 మంది దంపతులచే సామూహికంగా చిత్రపటాలకు ప్రత్యేక పూజలను చేయించారు. అనంతరం అర్చకులు, సత్యనారాయణ స్వామి యొక్క వ్రతము ప్రాధాన్యతను వివరించారు. అనంతరం 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి హేమంతు, సభ్యులు వీరనారాయణ, నారాయణరెడ్డి, జిసి. నాయుడు, శ్రీనివాసులు, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మానవ ప్రయత్నమునకు దైవ ఆశీస్సులు ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : మానవ ప్రయత్నమునకు దైవము యొక్క ఆశీస్సులు తప్పక ఉండాలని ఆలయ అర్చకులు కైప ద్వారకనాథ్ శర్మ తెలిపారు.వారు ఆదివారం ఆలయములో విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 16వ తేదీ గురువారం పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆలయంలో శివదీక్ష మాల ధారణ భక్తాదులు కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ కళ్యాణ మహోత్సవం శివదీక్ష మాలదారులు, భక్తాదులు, ఆలయ యజమానులు, శివదీక్ష మాల ధారణకమిటీ,కల్యాణోత్సవ ఉభయ దాతల ఆధ్వర్యంలో వైభవం గా నిర్వహించడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా ఇదే రోజు సాయంత్రం పట్టణ పురవీధుల గుండా గ్రామోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. కావున భక్తాదులు ఈ కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మమేకం కార్యక్రమానికి అపూర్వస్పందన

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర పంచాయతీ బసవనపల్లి నందు వైస్సార్సీపీ నాయకురాలు చౌలూరు మధుమతి రెడ్డి ఆదివారం నిర్వహించిన ప్రజా మమేకము అనే కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఎగురవేసింది. ప్రభుత్వ పథకాల పట్ల ఆరాతీస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాల ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. గత టిడిపి గత టిడిపి ప్రభుత్వంలో మాయ మాటలతో కాలం గడిపి ఇంటికి వెళ్లారన్నారు. అదే సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా భావించి అన్ని వర్గాల వారిని అభివృద్ధి పరుస్తున్నారని మధుమతి రెడ్డి పేర్కొన్నారు. వైసీపీని ఆశీర్వదించి జగన్మోహన్ రెడ్డిని రెండోసారి సీఎం గా చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీపీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ, రామాంజి, ఎంపీటీసీ కృష్ణవేణి, సింగల్ విండో రంగనాథ్, సుధాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, స్టోర్ రమేష్, జగదమ్మ, ప్రమీలమ్మ, సుజాత, యాస్మిన్, వనజ ,శ్రీనివాస్ రెడ్డి, బాలరెడ్డి, తిమ్మి రెడ్డి తోపాటు అధిక సంఖ్యలోకార్యకర్తలు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : రజకులను ఎస్సీ జాబితాలో ప్రభుత్వం వెంటనే చేర్చాలని రాష్ట్రరజక సంఘం ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం సాయి నగర్ లోని సూర్య హై స్కూల్లో రజక సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రజకులకు రావలసిన ప్రభుత్వ పథకాలన్నీ అర్హులైన వారందరికీ అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. అదేవిధంగా త్వరలో పుట్టపర్తిలో జరగబోవు జిల్లా మహాసభలను కూడా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నరేంద్ర, ప్రసాదు, మహేష్, నారాయణ స్వామి, రాధాకృష్ణ, రమేష్, వెంకటేష్, రాజు, ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.